నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 23, మే 2024 | పేజీలు: 04



# బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆస్పత్రి ఎదుట ధర్నా

**ఇంట్లో ఒకరికి ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి..**
**అంబులెన్స్‌లో నిస్సహాయ స్థితిలో టీచర్ సరళాదేవి..**
**డాక్టర్లతో వాగ్వాదానికి దిగిన బంధువులు..**
**బోర్డు సిబ్బంది హామీతో ఆందోళన విరమణ..**

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ సికింద్రాబాద్ :

కంటోన్మెంట్ హాస్పటల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఉపాధ్యాయిని సరళా దేవి, రవీందర్ దంపతులపై చెట్టుకూలి సరళా దేవికి గాయాలు, రవీందర్ మృతి చెందాడని, వారి ఇద్దరూ కూతుళ్ళతో పాటు నడువ లేని స్థితిలో ఉన్న సరళా దేవినీ అంబులెన్స్ లో ఉంచి, కుటుంబ సభ్యులు బుధవారం బొల్లారం లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ హాస్పటల్ లో ధర్నా చేశారు. వి వాంట్ జస్టిస్, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. సుమారు 3గంటల పాటు ధర్నా కొనసాగింది. మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిస్సహాయ స్థితిలో తల్లి, తండ్రినీ మిగతా 2లో..





# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 22:

రాబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని యతీరాజరావు పార్క్‌లో మిగతా 2లో..



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవాలు బలి

- తెగిపడ్డ విద్యుత్ వైరు పాడి గేదెలు మృతి
- నాంచారి మాడుర్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు..




తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 22:

తెగిపడ్డ విద్యుత్తు వైర్లను తాకి పాడిగేదేలు మృత్యువాత పడింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని నాంచారి మాడుర్ గ్రామంలో జరుగగా ఉదయం బుధవారం 6గంటల సమయంలో వెలుగులోకి వచ్చింది. బాధితుని వివరాల ప్రకారం నాంచారి మాడూర్ గ్రామానికి చెందిన బంగారి సోమయ్య అనే వ్యక్తి తనకు ఉన్న రెండు పాడి గేదేలను మేతకోసం వ్యవసాయ భూముల వద్దకు తీసుకెళ్లగా మిగతా 2లో..



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవులు బలి!

(మొదటిపేజీ తరువాయి..)

వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ వైర్లు తెగిపడ విషయాన్ని గమనించలేదని గేదలు మేత మేస్తున్న క్రమంలో తేగిపడ్డ విద్యుత్ వైర్లు తాకి రెండు గేదలు అక్కడికక్కడే మృతిచెందగా గేదలు చూసిన రైతు కన్నీరు మున్నూరు అయి, గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వ్యవసాయ బావులకు సంబంధించిన విద్యుత్ మోటర్ నడిచేందుకుగాను విద్యుత్ స్తంభాలు , వైర్లను సంబంధిత సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో నిర్మించి వెళ్ళారని ఆరోపించారు.ప్రజలు నివసించే ఇండ్ల ప్రాంతాల నుండి వ్యవసాయ బావులవద్ధకు విద్యుత్ లైన్ వైర్లు తెగి వేయడంవలన ప్రమాదాలు మరిన్ని జరిగే అవకాశాలు ఉన్నాయని దీంతో విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు తెలిపిన పట్టించుకోలేదని సంబంధిత కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు, రైతు బంగారి సోమయ్య పేర్కొన్నారు.పాడి గేదెలను పోషిస్తూ



వాటి నుండి వచ్చే పాలు, పెరుగును అమ్ముకుంటూ జీవిస్తున్నామని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని సుమారు రూ. రెండు లక్షల కుపైగా నష్టం జరిగిందని,ఈనష్టపరిహారాన్ని విద్యుత్ అధికారులు చెల్లించాలంటూ బాధితుని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి అందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ హాస్పిటల్ ముందు ధర్నా

(మొదటిపేజీ తరువాయి..)

కోల్పోయిన చిన్నారులకు న్యాయం చేయాలని సూపరింటెండెంట్ డాక్టర్ రామక్రిష్ణ తో బంధువులు వాగ్వాదానికి దిగారు. గాంధీ హాస్పటల్ లో వైద్యులు సరిగా పట్టించుకోలేదని రాత్రి 11గంటల వరకు సరళా దేవి నీ స్ట్రెచ్చేర్ మీద ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ హాస్పటల్ నుంచి భాద్యతగా ఒకరు ఉండి పేషంట్ కు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలి గదా అని డాక్టర్ ను బందువులు ప్రశ్నించారు. అదేవిధంగా మృతుడు రవీందర్ ఇద్దరు కూతుళ్లు సాయి సుమన, సాయి సురభీ లలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మాకు హామీ ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని హాస్పిటల్ లో బంధువులు ధర్నా చేశారు. సీఈఓ మధుకర్ నాయక్ వచ్చి తమకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుడు రవీందర్ కుటుంబాన్ని ఆదుకుంటామాని కంటోన్మెంట్ వాటర్ విభాగం సూపరింటెండెంట్ రాజ్ కుమార్ బాధితులకు హామీ ఇచ్చారు. నష్ట పరిహారం విషయంలో ఆలోచనచేస్తామన్నారు. రవీందర్ అంత్యక్రియలకు కంటోన్మెంట్ సిబ్బంది హాజరు అయ్యారు.



## ప్రశించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి..)

రానున్న పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్ల న్నను గెలిపించాలని బుధవారం ఉదయం పాలకుర్తి నియోజ కవర్గం శాసనసభ్యులు హను మాండ్ల యశస్విని రెడ్డి వాకింగ్ చేస్తూ మార్నింగ్ వాకింగ్ చేస్తున్న పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, ప్రజా ప్రతిని ధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు న్నారు.



## పాపన్నపేట: ఏడుపాయల అమ్మవారి పల్లకి సేవ..

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-భామిని రఘుపతి:**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల నవదుర్గ భవాని మాత పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం7:30 లకు ఉత్సవ విగ్రహానికి ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, శివాలయం నుండి అమ్మవారి పల్లకి సేవను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాల గౌడ్, ఈవో మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొని ప్రసాదాలు అందుకున్నారు.



## భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహాయంతో నాచారం డివిజన్ అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి, సీనియర్ నాయకులు వేముల మారయ్య, తిప్పిరి రాజబాబు, మహిళా నాయకురాలు ప్రీతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్:** మల్లాపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, వేతనాల బోర్డు మాజీ చైర్మన్ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పౌరసరఫరాల హమాలీ యూనియన్ అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న బీరప్ప ఉత్సవాలు నేటి ఐదో రోజు కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, వేతనాల బోర్డు మాజీ చైర్మన్ నారాయణ ను ఈ సందర్భంగా హమాలీ శీనన్న అమ్మవారి సన్నిధిలో వారిని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మారయ్య, నారాయణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున బంధువులతో నిర్వహించే పండుగలో ప్రేమ అభిమానాలతో పాటు విలువలు భవిష్యత్ తరానికి అందించడంలో బీరప్ప పండుగ దోహద పడతాయన్నారు.





## కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన సిద్దార్థ

మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 22:

మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డకు చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త గద్ద వెంకన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారు బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల వారికీ బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి 2లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కు మంజూరు అయ్యింది. అట్టి చెక్కును ఈ రోజు రెడ్డి కాలనీలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, సీనియర్ నాయకులు అన్నా భీమోజు నాగార్జున చారీ, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి యువనేత నల్లమోతు సిద్దార్థ, వెంకన్న కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, రఘుమా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.డి షోయబ్, షైక్ నాగుల్ బాబా, చోటు, గుండెబోయిన చందుయాదవ్, దోనేటి సైదులు, నల్లగంతుల నాగభూషణం పాల్గొన్నారు.

## అనగారిన వర్గాల అభిన్నతికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- కలెక్టరేట్‌లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :

మాదారిహొభాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం భాగ్య రెడ్డి వర్మ 136 వ జయంతి ఉత్సవాలను ఐ.డి.ఒ.సి. ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున అధికారికంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, సంఘ నాయకులు భాగ్య రెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారనీ, విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి సాధించగలరనేహొ విశ్వాసంతో హైదారాబాద్ లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు.హొసమాజంలో ఉన్న జోగిని, దేవదాసి, వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషిచేశారని తెలిపారు.భాగ్యరెడ్డి వర్మ సూచించిన బాటలో పయనించిన జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాశ్ తన ఆట, పాటలతో భాగ్యరెడ్డి వర్మ జీవిత కథను వివరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నుషిత, జిల్లా అధికారులు, సంఘం నాయకులు గంధం నాగరాజు, గిరిరాజా చారి, టి. వెంకటస్వామి కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే 44పై మద్యం డిసిఎం బోల్తా

- భారీగా ట్రాఫిక్ అంతరాయం
- ఘటన స్థలం చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలవకుండా చూశారు



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

కొంపల్లి నుండి బంజర హిల్స్ కు వెళ్తున్న మద్యం సీసాలను తరలిస్తున్న డీసీఎం వెనకాల చక్రం పేలడంతో ఒక్కసారిగా అదుపుతప్పి బోయిన్ పల్లి ఎంఎంఆర్ గార్డెన్ సమీపంలో బోల్తా పడింది. బోయిన్ పల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం డీసీఎం డ్రైవరు లింగప్ప ఇద్దరు హెల్పర్లను తీసుకొని కొంపల్లిలోని మద్యం డిపో నుండి సుమారు రూ.32 లక్షలు విలువజేసే మద్యం సీసాలతో ఏపీ02 టీబీ 6264 నెంబరుగల తన డీసీఎం కంటెయినర్‌లో మద్యం లోడ్డు చేయించుకున్నాడు. అనంతరం డీసీఎంను తీసుకొని డిపోనుంచి బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 10లలోని జ్యోతి గౌరిశంకర్, శ్రీనివాస్, జ్యోతి శ్రీ, మద్యం దుకాణాలకు బయలుదేరాడు. బోయిన్ పల్లిలోని ఎంఎంఆర్ గార్డెన్స్ వద్దకు చేరుకోగానే వెనకాల టైరు పేలడంతో వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ఘటనలో డీసీఎం కంటెయినర్ నుంచి మద్యం సీసాల, కాటన్ బాక్సులు రోడ్డుపై చిందరవందరగా పడ్డాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు, అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు రోడ్డుపై చిందరవందరగా పడి ఉన్న మద్యం సీసాలను తీసుకొని పారిపోయారు. ఈ క్రమంలో జ్యోతి లింగప్ప, అతని సహాయకులు క్యాబిన్ లో నుంచి బయటకు వచ్చి మద్యం సీసాలను పట్టుకెళ్తున్నవారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇంతలో అక్కడకు చేరుకున్న బోయినపల్లి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు మద్యం సీసాలు పడి ఉన్న ప్రదేశంలో బ్యారికేడ్లను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ ను నియంత్రించారు. జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంవల్ల సుమారు 3గంటలకుపైగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింద. ఈ ఘటనకు సంబంధించి తమకు ఫిర్యాదు అందకపోవడంవల్ల ఇంకా కేసు నమోదు చేయలేదని ఎస్సై శివశంకర్ తెలిపారు.





## ఈ ఎన్నికలు బ్లాక్‌మెయిలర్‌కి విద్యావంతునికి మధ్య జరుగుతున్న పోటీ

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 22:

రాబోయే పట్టభద్రుల ఎన్నికలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్ కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ మోస పూరిత మాటలు విని ఇప్పటికే ప్రజలు మోసపోయారని రానున్న గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ లో అందరూ గ్రాడ్యుయేట్స్ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బ్లాక్ మెయిల్ పీడ వదిలించుకోవడానికే తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని అన్నారు. అంతేకాకుండా ప్రశ్నించే గొంతుక అని చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేశాడని విమర్శించారు. కానీ నేడు అదే సోషల్ మీడియా వేదికగా తాను చేసినటువంటి అక్రమాలు బ్లాక్మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటికి వస్తున్న తీరును మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. ఇలాంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి గ్రాడ్యుయేట్స్‌పై ఉందన్నారు. అంతేకాకుండా అద్భుతమైన వాగ్దాటి ఉన్నత వ్యక్తిత్వం పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాజేశ్వర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రాయిశెట్టి వెంకన్న, ఎన్నమనేని శ్రీనివాసరావు, కుర్ర శ్రీనివాస్, ఎస్కే అంకుష్, హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వాసికి అంతర్జాతీయ పురస్కారం

- మరో ప్రతిష్టాత్మక వర్శిటీ నుంచి డాక్టరేట్‌కు ఎంపికైన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్
- ఈనెల 25న హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో ప్రదానం చేయనున్న నిర్వాహకులు
- హర్షం వ్యక్తం చేసిన జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు


American East Coast University
Award Function & HONORARY DOCTORATE
At-Taj Deccan, Hyderabad, 25th May 2024, 5pm

To
Mr.Mohammed Muneer Ahmed Shareef
TELANGANA

DATE : 17/05/2024

SUB: AWARD FUNCTION & HONORARY DOCTORATE, ON 25TH MAY 2024,

Dear Sir,
I take this opportunity to inform you that the American East Coast University Appreciates your achievement, services to the Humanity and Contributions for the Development of the Nation and Happy to Award you Degree Of "Honorary Doctorate" with your Specialization Of Subject- (Doctorate in Innovation Talent and Creative Management). I hereby request you to attend Honorary Doctorate Award ceremony on 25th May 2024 at- Taj Deccan, Hyderabad.

If you wish to accompany any family Member or Friends, please inform us to make Necessary Arrangement.
Agenda of the programme will be informed you ASAP.
Looking forward to see you in person on 25th JMay 2024.

With warm Regards,



**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 22:**

తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు మరో ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. వినూత్న ఆలోచనలు, ప్రతిభ, సృజనాత్మక విభాగంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్టు అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీ నిర్వాహకులు డాక్టర్ పవన్ కుమార్ భూట్, డాక్టర్ వెంకట కే. గంజాం ప్రకటించారు. ఈ నెల 25న హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్టు ఈ మేరకు వారు ఆహ్వాన పత్రం ద్వారా వెల్లడించారు. అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీ తమ అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

**సేవల ద్వారా గుర్తింపు పొందిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్..**

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో ప్రజా వైద్యుడిగా, పేదల డాక్టర్ గా డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ విశేష గుర్తింపు పొందారు. జనయేత్రి ఫౌండేషన్ ను స్థాపించి పొరుగు రాష్ట్రాల్లోనూ తన సేవలను విస్తరించిన అనతి కాలంలోనే ఆయన ఈ పురస్కారానికి ఎంపిక కావడం గమనార్హం. మానవ హక్కుల సాధనలో అవిరామంగా కృషి చేయడంతో పాటు సమాజ అభ్యున్నతి కోసం నిస్వార్థ సేవలను నిర్వర్తిస్తున్నారు. ఓ వైపు వైద్య వృత్తిలో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే తన సమయంలో సింహభాగం సామాజిక సేవా కార్యక్రమాల కోసం సద్వినియోగం చేస్తున్న డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ వంటి సోషల్ వర్కర్స్ సమాజానికి అవసరం. ఎంతో నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజాసేవే తన అభిమతంగా భావించి ఎందరో నిరుపేదలకు తన శక్తివంచన మేరకు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ సేవలందించారు. ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం కోసం రక్తదాతల ప్రత్యేక వాట్సాప్ గ్రూపు నిర్వహించడం ఆయన సామాజిక సేవా సుగుణానికి అద్దం పడుతున్నాయి. అన్ని కాలాల్లో ఆయన సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయంటే ఆయనకు అల్లా దీవెనలు మెండుగా ఉన్నాయి. మండుటెండల్లో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, ఎముకలు కొరికే చలిలో నిర్భాగ్యులకు దుప్పట్లు పంపిణీ, వానాకాలంలో కడు పేదలకు, యాచకులకు ఆహారం పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ అందరి హృదయాల్లో నిలిచిపోతాయి.

**డాక్టరేట్‌కు ఎంపికవడం అదృష్టంగా భావిస్తున్నా..**

తన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టరేట్ కు ఎంపిక చేసిన అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ అవార్డు స్వీకరణ అనంతరం తన బాధ్యత మరింత పెరుగనుందని తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. నిండు నూతనోత్సాహంతో ఇంకా బాగా కష్టపడి సమాజ అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు. తన అమ్ముల పొదిలో మరో అవార్డు వచ్చి చేరిందని, ప్రతిష్టాత్మక డాక్టరేట్ పురస్కారం తనను వరించడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉన్నదని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఇంట్లో ఉద్యోగంతో పాటు

# రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

- హాస్పటల్, కంటోన్మెంట్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రాణం బలి
- రవీందర్ మృతికి టీఆర్‌టీఎఫ్ జిల్లా కమిటీ నివాళులు
- టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గూడూరి షద్రక్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన దంపతులపై భారీ వృక్షం విరిగిపడి పోవడంతో రవీందర్ (50) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు 50 లక్షల ఎక్స్గ్రేషియా తక్షణమే ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గుండూరి షద్రక్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బొల్లారంలో ఉన్న కంటోన్మెంట్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతోమంది నిరుపేదలు వైద్యం కోసం వస్తుంటారని, కనీస బాధ్యత లేకుండా హాస్పటల్ సిబ్బంది, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే ఒక నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రవీందర్ భార్య సరళ దేవి ( ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ) కు తీవ్ర గాయాలతో గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుందని, మెరుగైన వైద్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సరళ దేవికి ఇద్దరు కుమార్తెలు సాయి సుమన (21), సాయి సురభి (20) ఉన్నారని తెలిపారు. కంటోన్మెంటు ప్రాంతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గుండూరి షద్రక్, మరియు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు.





# భక్తి శ్రద్ధలతో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

- కల్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మండలం చిమనగుంటపల్లిహశ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిహపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యేహఆలయ వేడుకల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి రథం ఏర్పాటు చేసేందుకు సహకరించిన గ్రామస్తులను ఆయన శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే భక్తులతో కలిసిహస్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురంహమండల సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి, గ్రామ నాయకులు నరేందర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 22:**

మిర్యాలగూడ పట్టణానికి విచ్చేసిన వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వారి చేతుల మీదుగా గ్రంథాలయంలో ఎమ్మెల్సీ ఓట్ స్లిప్ ని అందుకున్న బి.సి సంఘం నాయకులు చేగొండి మురళి యాదవ్, అదేవిదంగా ప్రతి ఒక్కరు కూడా ఓటింగ్ లో పాల్గొని వంద శాతం ఓటింగ్ పూర్తి చేసుకోవాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరడం జరిగింది.



# ఎవరి కోసం ఈ కంటైనర్?

- ప్రజాధనాన్ని వృధా చేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు
- బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కంటైనర్ షాపు ఎవరికి ఉపయోగం
- డివిజన్ లో ఎవరిని అడిగిన ఆ కంటైనర్ గురించి తెలియదని చెప్పడం విడ్డూరం
- అధికారుల నిర్లక్ష్యమా రాజకీయ నాయకుల నిర్లక్ష్యమా?
- జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కంటైనర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలి



**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాధనాన్ని అధికారులు, రాజకీయ నాయకులు లూటీ చేస్తున్నారని ఎన్నో కథనాలు విన్నాము. అదే తరహాలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో ఓ కంటైనర్‌ను గత ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఆ కంటైనర్ ఎవరికి ఉపయోగం?. ఎందుకోసం ఏర్పాటు చేశారు?. ఎందుకు ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు. ఓ కంటైనర్ లాంటి షాపును ఎందుకు ఏర్పాటు చేసి, నిరుపయోగంగా ఉంచారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమా?. లేక రాజకీయ నాయకుల నిర్లక్ష్యమా ? అని డివిజన్ ప్రజలకు అర్థం కాక సతమతమవుతున్నారు. ఆ కంటైనర్‌ను ఇప్పుడైనా ఉపయోగంలోకి తీసుకువచ్చి, ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని డివిజన్ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు. 119వ డివిజన్ జిహెచ్ఎంసి అధికారులు చొరవ తీసుకొని, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ దృష్టికి తీసుకువెళ్లి నిరుపయోగంగా ఉన్న ఓ కంటైనర్ షాపును అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుచున్నారు.



## ఘనంగా రాగి అక్షయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**– ఆశీర్వదించిన ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రాగి అక్షయ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం తన సన్నిహితులు, బంధుమిత్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు అక్షయ్ కుమార్ తల్లిదండ్రులు రాగి లక్ష్మి వేణు ల ఆశీర్వాదం పొందారు. అలాగే ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాగి అక్షయ్ కుమార్ తన జన్మదిన వేడుకలను ప్రతి ఏటా ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు జీవించేలా భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టి యువత అభిమానాన్ని చూరగున్నాడని కొనియాడారు. అక్షయ్ కుమార్ రాజకీయంగా మరింత పైకి ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

## ఎల్ఓసి అందజేసిన డాక్టర్ ఆదిత్య రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పెబ్బేరు మండలం బూడిదపాడు చెందిన చంద్రశేఖర రెడ్డి గుండె సంబంధిత శస్త్ర చికిత్సకు రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 2లక్షల30000 విలువగల ఎల్ఓసి ఇప్పించినట్లు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి కి ఎల్ఓసి అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో గౌని కోదండరామిరెడ్డి, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి. ముస్తాక్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు గౌడ్, బీచుపల్లి, ఆశన్న నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## సఖి కేంద్రంను సందర్శించిన జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిణి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిణి లక్ష్మీ భాయి సందర్శించారు. ఈ సందర్భంగా ఆ కేంద్రం లోని వివిధ రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సఖి కేంద్రానికి వచ్చే కొందరు బాధితులతో ఆమె మాట్లాడి వారికి అందుతున్న వసతులు, సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట %జ�ణూా% లక్ష్మమ్మ, వనపర్తి మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, %×జణూ% పర్యవేక్షణాధికారిణి జ్యోతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, %ణఔూ% కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర చారీ, సఖి కేంద్రం ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ, %=ణూ% సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి సంస్థ కార్య నిర్వాహకురాలు %వీ%.కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

